మన ప్రజా అక్షరం డిజిటల్ పత్రిక
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# సంపాదకీయం

## కానరాని ఆర్థిక పునరుత్తేజం !

ఆర్థిక పునరుత్తేజం కోసం భారత రిజర్వ్ బ్యాంక్ వేసుకున్న లెక్కలు తలకిందులు అయ్యాయి. క్షీణిస్తున్న రూపాయి విలువతో ఈ ఏడాది ఆసియాలోకెల్లా బాగా దెబ్బతిన్న కరెన్సీ ఇప్పుడు మనదేననడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక, స్టాక్‌మార్కెట్ కష్టాలు సరేసరి. ఈ మధ్య అవి కూడా తలకిందులు అవుతున్నాయి. భారత్ ఇప్పుడు ఆర్థిక, వాణిజ్య లోటులు రెంటినీ ఎదుర్కొంటోంది. జాతీయ, అంతర్జాతీయ ధరలు పెరుగుతుండడంతో దేశంలో ద్రవ్యోల్బణంపై తన వైఖరిని భారత రిజర్వ్ బ్యాంక్ పునఃసమీక్షించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. ధరలు ఇలానే పెరుగుతూ పోతే, వృద్ధిపై గట్టి దెబ్బ పడుతుంది. ఆర్బీఐ తక్షణ దిద్దుబాటు చర్యలు చేపట్టడం ద్వారా రూపాయి విలువ మరింత పడిపోకుండా చూడాలి. ప్రజల్లో ఆర్థిక లావాదేవీలు పెరగాలి. సత్వర కార్యాచరణ చేపట్టడం ద్వారా ప్రజలకు పనులు కల్పించే పనులు చేయాలి.ప్రజల్లో రూపాయి చలామణి అయ్యేలా చేయాలి. ఉత్పత్తి రంగాలకు ప్రోత్సాహం ఇవ్వాలి. ధాన్యం నిల్వలు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలి. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగేలా చేస్తే తప్ప ఆర్థిక రంగం బలపడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే దేశంలో ఆర్థిక విధానాలు నానాటికి దిగజారుతున్నాయి. కేవలం పన్నులు మీద ఉన్న శ్రద్ధ మరోదానిపై కనిపించడం లేదు. ప్రతిదీ పన్నుల కింద జమకట్టం, బ్యాంకుల వడ్డింపులు, వడ్డీల తీరు కారణంగా సామాన్యులకు జీవించడం కష్టంగా మారుతోంది. ప్రభుత్వం ఉన్నది పన్నులు వసూలు చేయడానికి తప్ప ప్రజల కోసం కాదని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రుజువు చేసుకున్నాయి. డిల్లీలో కూర్చుని లెక్కలు వేయకుండా ప్రజల ఆర్థిక స్థితిగతులను లెక్కలు వేస్తే ఆర్థిక పరిస్థితి ఏంటన్నది చూడాలి. బంగారం కొనడానికి లేదు. పుస్తెలు చేయించాలంటేనే భయపడే రోజులు దాపురించాయి. అదేపనిగా బంగారం,వెండిధరలు పెరిగి పోతున్నాయి. భూములు అందుబాటులో లేవు. అలాగే ఇళ్లు కట్టుకునే వీలు లేదు. ఆహార ధాన్యాలు కొనే ధైర్యం లేదు. తిండి తినడం కూడా భయంగా మారింది. బ్యాంకులు ఎగవేతదారులను వదిలి సామాన్యుల వెంట పడుతున్నాయి. ఇలా అన్ని విధాలా ధరలు పెరిగిపోతున్నా..పాలకులు పట్టించు కోవడం లేదు. సరికదా అభివృద్ధికి ఇదే సూచిక అని చంకలు గుద్దుకుంటున్నారు పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలు కూడా ప్రజల జీవనంపై తీవ్రప్రభావం చూపుతోంది. ఉక్రెయిన్ యుద్ధ ప్రకంపనలు ప్రపంచమంతటినీ తాకుతున్నాయి. తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు కూడా మనపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అక్కడి సెగ ఇక్కడి మన స్టాక్ మార్కెట్లు, మదుపరులు, ఆర్థిక విధాన నిర్ణేతలు ఇలా ప్రతి ఒక్కరికీ తగులుతోంది. భారత ఆర్థిక వ్యవస్థపై భారం పడనుంది. ఇప్పటికే స్టాక్ మార్కెట్ల పతనం, ఎన్నడూ లేనట్టు డాలర్‌కు 85 రూపాయల స్థాయికి కరెన్సీ విలువ క్షీణించడం, పెరగనున్న చమురు ధరలు వెక్కిరిస్తున్నాయి. అనేక అవాంతరాల మధ్య క్రమంగా కోలుకుంటోందని భావిస్తున్న దేశ ఆర్థికరంగం రానున్న రోజుల్లో ఇంకెంత ఒత్తిడికి గురవుతుందోనని ఆందోళన కలుగుతోంది. ద్రవ్యోల్బణం పెరుగుతుండడం మన ఆర్థిక విధాన నిర్ణేతలకు సవాలు కానుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ కూడా పడిపోతోంది. చమురుకు తోడు వంటనూనెలు ఉన్నాయి. ప్రపంచం లోసన్‌ఫ్లవర్ నూనెలో అయిదింట నాలుగొంతులు రష్యా, ఉక్రెయిన్‌ల ఉత్పత్తి కావడం గమనించాలి. మన సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతుల్లో 90 శాతం ఆ రెండు దేశాల నుంచే వస్తాయి. పామాయిల్, ఆవనూనెల ధరలు ఇప్పటికే పైకి చూస్తున్నాయి. మన దగ్గర ఆహారధాన్యాల ఉత్పత్తి పెరుగుతున్నా వాణిజ్య పరంగా వాటిని ఎగమతులు చేసుకునే వ్యూహాలు కానరావడం లేదు. పసుపు, మిర్చి,అల్లం, వెల్లుల్లి, బియ్యం, పత్తి వంటి వాణిజ్య పంటలను అత్యధికంగగా ఎగుమతి చేసుకునే విధానాలు రూపొందాలి. మన ఎగుమతులను సమీక్షించకుండా అదే పనిగా దిగుమతులు పెరిగితే ద్రవ్యోల్బణం పెరగడమే గాకుండా రూపాయి మారకవిలువ కూడా పెరగడం ఖాయం. వంటనూనెలు మరింత ప్రియం కానున్నాయి. కీలకమైన ఈ ఇంధనాల ధరలు ఇలా పెరిగిపోతుండడం వల్ల అభివృద్ధి కుంటుపడుతుంది. ధరలు ప్రజల శక్తికి మించి పెరుగుతున్న చోట సామాజిక సంక్షోభం తలెత్తనుంది. నిత్యావసర సరకులు కొనుక్కోలేని అశక్తత ఏర్పడి అది అశాంతిని సృష్టించి వీధుల్లో అలజడికి కారణం అవుతుంది. ఈ కారణంగగా మన దేశీయ ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులో ఉండేలా చేయడం తప్పనిసరి. అలాగే ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగేలా ఆర్థిక కార్యకలాపాలు సాగాలి. ఎగుమతులను పెంచాలి. ప్రభుత్వరంగ సంస్థలను బలోపేతం చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెంచాలి. అమ్మకాలతో లాభం లేదని గుర్తించాలి. ఇవేవీ చేయ కుండా ఎన్ని కసరత్తులు చేసినా లాభం లేదని గమనించాలి. ఆర్తిక వ్యవస్థ చిన్నాభిన్నం కాకముందే పాలకులు మేల్కోవాలి. లేకుంటే పరిస్థితి సామాజిక సంక్షోభానికి దారితీయగలదని గుర్తించాలి. మనం పండిస్తున్న మిర్చి, పసుపు, పత్తి లాంటి పంటలకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించాలి. ఇక్కడి ఉత్పత్తులు ప్రజలకు చేరాలి. ప్రభుత్వం సరైన మార్కెంటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. బ్యాంకుల వడ్డీ రేట్లు తగ్గితే తప్ప రియల్ రంగం పుంజుకోదు. ఇవన్నీ ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటే తప్ప ఆర్థికరరంగం గాడిన పడదు.

# మల్కాజ్గిరి చౌరస్తాలో ఆశా వర్కర్ల[ సి ఐ టి యు] ధర్నా






**మల్కాజ్గిరి మార్చి 25**

**ప్రజా అక్షరం న్యూస్**

ఆశా వర్కర్లపై నిర్బంధానికి నిరసనగా మల్కాజ్గిరి చౌరస్తాలో ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ధర్నా కార్యక్రమం. అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధినేతలకు మంచి గుణాన్ని ప్రసాదించాలని గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని సిఐటియు మల్కాజ్గిరి మండల కార్యదర్శి, మేడ్చల్ జిల్లా నాయకులు బంగారు నర్సింగ రావు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కోఠి సెంటర్ లోని హెల్త్ సెక్రటరీ, కమిషనరేట్ ముట్టడి కార్యక్రమంలో ఆశా వర్కర్స్ పై పోలీసుల నిర్బంధకాండకు నిరసనగా సిఐటియు మల్కాజ్గిరి మండల కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్ మీదుగా మల్కాజ్గిరి చౌరస్తా నుండి గాంధీ పార్క్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించి అనంతరం గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించి, వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ, రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి రాజ్య హింస ను ప్రేరేపిస్తూ పోలీసు రాజ్యాన్ని నిర్మించే కుట్రలు చేస్తూ కార్మికులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను అడిగితే దౌర్జన్యం చేస్తూ భయబ్రాంతులకు గురి చేస్తున్నారు. పోలీసు నిర్బంధంతో ఉద్యమాలను ఆపలేరు అన్నారు. ఎంత నిర్బంధాన్ని ప్రయోగిస్తే అంతకు రెట్టింపు ఉద్యమాలు పుట్టుకొస్తాయన్నారు . కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 29 కార్మిక చట్టాలను, హక్కులను కాలరాస్తూ రద్దుచేసింది. వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు ఇలాగే కొనసాగితే ప్రభుత్వాలు శంకరగిరి మాన్యాలు పట్టక తప్పదని హెచ్చరించారు. అనంతరం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఏ. హేమలత మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలి. పారితోషకాలు ఇవ్వలేని పనులను ఆశ వర్కర్స్ తో చేయించకూడదు. ఆశా వర్కర్లపై మెడికల్ ఆఫీసర్స్ ఒత్తిడి, బెదిరింపులు మానుకోవాలి. ఆశ వర్కర్స్ అందరిని భే షరతుగా పర్మినెంట్ చేయాలి. ఆశా వర్కర్లకు కార్మిక చట్టాలను సమగ్రంగా అమలు జరపాలి. ఆశా వర్కర్స్ పై లైంగిక వేధింపులను అరికట్టే విధంగా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్స్ కు ఫిక్స్ వేతనం ఇవ్వడానికి చేతులు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎంపీలకు వేతనాలను సవరించి పెంచుకున్నారు. ఆశ వర్కర్ల సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి ఎన్ని సార్లు తీసుకెళ్లినా ఎన్ని ఆందోళన, పోరాటాలు చేసిన "దున్నపోతు మీద వాన పడ్డ " చందంగా వివరిస్తుందే తప్ప ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం స్పందించి చిత్తశుద్ధిగా పనిచేసిన దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వదిలి ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు ఆందోళన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం పార్టీ మల్కాజ్గిరి మండల కార్యదర్శి గుంటి లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ అండగా ఉంటుందన్నారు. ఆశా వర్కర్స్ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చర్చలు జరిపి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మరియు మల్కాజ్గిరి మండల ఆశా వర్కర్స్ యూనియన్ టీ. హేమలత, సంతోష, వసంత, సుమలత, రాజ్యలక్ష్మి, స్వప్న, చంద్రకాంత, నమ్రత, సునీత, అరుణ, శోభ, శశికళ, పావని, విజయని, సురేఖ, శాంత కుమారి సంధ్యా రాధ భాగ్యలక్ష్మి మమత శ్వేతా కృష్ణవేణి షబానా, సుల్తానా రీటా శశిరేఖ శ్రావణి యమునా శారద, ఝాన్సీ, సునీత, సుజాత, శిరీష తదితరుల తోపాటు 120 మంది ఆశా వర్కర్స్ పాల్గొనడం జరిగింది.

# మక్తల్,జక్లేర్,దేవరకద్ర డెమో రైళ్ళ వేళలు మార్చి మరిన్ని రైళ్లను నడపాలి

### ఎంపీ డీకే అరుణకు వినతి

### సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్...

**నారాయణపేట, మార్చి 25**

**(ప్రజా అక్షరం ప్రతినిధి)**

దక్షిణ మధ్య రైల్వే అధికారులు గత ఆరు నెలల క్రితం కాచిగూడ నుంచి దేవరకద్ర మీదుగా(కాచిగూడ-రాయచూర్) జక్లేర్,మక్తల్,కృష్ణ,రాయిచూర్ కు డెమో రైలును ప్రారంభించారు. కానీ ఇట్టి రైలు ఈ ప్రాంత ప్రయాణికులకు ఏమాత్రం ఉపయోగపడటం లేదని, రైలు వస్తున్న నిరుపయోగంగా ఉందని తక్షణమే రైలు వేళల్లో మార్పులు చేసి మరిన్ని ప్యాసింజర్ రైళ్లు నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీ డీకే అరుణకు సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ ఈ డెమో రైలు హైదరాబాద్ కాచిగూడ నుంచి ఉదయం 9 గంటలకు బయలుదేరి జక్లేర్,మక్తల్ కు సుమారు రెండు,మూడు గంటల మధ్యలో వస్తుందని తిరుగు ప్రయాణం రాయిచూర్ నుంచి సాయంత్రం నాలుగు గంటలకు బయలుదేరి రాత్రి తొమ్మిది,పదింటికి కాచిగూడ చేరుకుంటుందని తెలిపారు. ఈ రకమైన రైల్వే టైం టేబుల్ ఉండటం వల్ల ఈ ప్రాంత ప్రయాణికులు రైలు ప్రయాణానికి నోచుకోవడం లేదని పేర్కొన్నారు. ఇట్టి రైలు వేళలను మారుస్తూ ఉదయం వేళల్లో ఇటు కృష్ణ నుండి మక్తల్,జక్లేర్ మీదుగా ఉదయం ఆరు,ఏడు,ఎనిమిది గంటల మధ్యలో ఎప్పుడు బయలుదేరి వెళ్లిన హైదరాబాద్ కి మధ్యాహ్నం వరకు చేరుకుంటుందని తిరుగు ప్రయాణం అటు హైదరాబాద్-కాచిగూడ నుంచి సాయంత్రం 5,6గంటల మధ్యలో ఎప్పుడు బయలుదేరిన ఈ ప్రాంతానికి రాత్రి వరకు చేరుకోవచ్చు అని తెలిపారు. ఈ రకమైన వేళల్లో రైలు నడిపితే ఈ ప్రాంత ప్రయాణికులు హైదరాబాద్ కు ఉదయం వెళ్లి అన్ని పనులు ముగించుకొని రాత్రి వరకు ఇంటికి చేరుకోగలుగుతారని తెలిపారు. ఈ రైలుతోపాటు ఈ మార్గంలో మరిన్ని ప్యాసింజర్,ఎక్స్ ప్రెస్ రైళ్లను నడిపే విధంగా దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారులకు సూచించాలని ఎంపీ డీకే అరుణను కోరినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా కృష్ణా-వికారాబాద్ రైల్వే లైన్ సర్వే పనులు త్వరితగతిన పూర్తి చేయించినందుకు మహేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు.



# క్రికెట్ బెట్టింగ్‌లో డబ్బులు గుల్ల

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్,మార్చి25(ప్రజా అక్షరం)**

మేడ్చల్ జిల్లా గౌడవెల్లి గ్రామానికి చెందిన 24 ఏళ్ల సోమేశ్ క్రికెట్ బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సోమేశ్ తల్లిదండ్రులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. క్రికెట్ బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టుకొని తన కొడుకు సోమేశ్ తెల్లవారు 4గంటలకు ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. తమ ఇంటి సమీపంలోని గౌడవెల్లిలో రైల్ ట్రాక్ పై పడుకొని ఆత్మహత్య చేసుకున్నడన్నారు. లక్షల్లో సోమేశ్ క్రికెట్ బెట్టింగ్ పెట్టాడని తెలిపారు. గతంలో తమ కూతురు వివాహం కోసం సోమేశ్ అప్పు చేశాడని అప్పు తీర్చామన్నారు. అందరితో బాగానే మాట్లాడాడని.. రాత్రి ఏం జరిగిందో? ఎవరు టార్చర్ చేశారో తెలియదన్నారు. మనోవేదనకు గురై సోమేశ్ సూసైడ్ చేసుకున్నాడని.. తమకు కడుపుకోత మిగిల్చాడని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు జరిగిన ఈ అన్యాయం ఎవరి కుటుంబంలో జరగకూడదని ఆ తల్లిదండ్రులు తెలిపారు. బెట్టింగ్ యాప్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. సోమేశ్ చనిపోయే ముందు స్నేహితులకు వాట్సప్‌లో లొకేషన్ షేర్ చేశాడని.. తామంతా లొకేషన్ కి వెళ్లేసరికి మృతదేహం పడి ఉందని కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ విషాద ఘటనపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. సమస్య ఏదైనా సరే.. ఆత్మహత్య అనేది పరిష్కారం కాదు అని యువతకు సూచించారు. బెట్టింగ్ భూతాన్ని పూర్తిగా నిర్మూలించడానికి సజ్జనార్ అవిరామ కృషి చేస్తున్న విషయం తెలిసిందే. సజ్జనార్ తన ఎక్స్ ఖాతాలో ఈవిధంగా రాసుకొచ్చారు. 'ఆన్ లైన్ బెట్టింగ్ భూతానికి వ్యసనపరులై బలవన్మరణాలకు పాల్పడకండి. ఆలోచించండి.. మీరు క్షణికావేషంలో తీసుకునే నిర్ణయాల వల్ల మీ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఎంతటి క్షోభను అనుభవిస్తారో ఆలోచించండి. సమస్య వచ్చినప్పుడు దాని నుంచి ఎలా బయటపడాలో అన్వేషించాలే తప్ప.. చనిపోవాలనే ఆలోచనే రాకూడదు. ఉన్నది ఒక్కటే జీవితం. ఏం సాధించిన అందులోనే. జీవన ప్రయాణంలో ఒక్కసారి కిందపడితే.. సర్వం కోల్పోయినట్లు- కాదు కదా. అముల్యమైన జీవితాన్ని అర్ధాంతరంగా కాలదన్నుకోవద్దు. చీకటి వెలుగులా నిత్యం కష్టసుఖాలు అందర్నీ వెంటాడుతూనే ఉంటాయి. కష్టకాలంలో బాధలను ఇతరులతో పంచుకోవాలి. పరిష్కార మార్గాలు వెతకాలి. ఎంత కష్టం వచ్చినా ఎల్లకాలం ఉంటు-ందా? చనిపోయినంత మాత్రాన సమస్యలు టక్కున మాయమవుతాయా!?.. బలవన్మరణం వద్దు.. బతికి సాధించడమే ముద్దు' అని యువతకు సూచించారు.

### మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్‌రావు

# సవాల్

### తప్పుడు లెక్కలపై నిలదీత

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్,మార్చి25(ప్రజా అక్షరం):**

కాంగ్రెస్ ప్రభుత్వం దగ్గర అన్నీ తప్పుడు లెక్కలే ఉన్నాయని, ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలపై అసెంబ్లీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. తాము ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని నిరూపించగలవా అని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్ రావు సవాల్ విసిరారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ జరగలేదని మంత్రి శ్రీధర్ బాబు సత్యదూరం మాటలు మాట్లాడారు. నేను ఛాలెంజ్ వేస్తున్నా.. బీఆర్ఎస్ హయాంలో 26 వేల ఉపాధ్యాయ నియామకాలు జరిగాయి.. 8 వేల ఉద్యోగాలు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా, మరో 18 వేల ఉద్యోగాలు గురుకులాల్లో నియామకాలు చేసినం. 26 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తే ఒక్కటి కూడా భర్తీ చేయలేదని శ్రీధర్ బాబు మాట్లాడడం సరికాదు. ఇక రెండో విషయానికి వస్తే.. ఎన్ని స్కూళ్లు మూతపడ్డాయని మా సబితక్క అడిగితే.. 79 స్కూల్స్ తెరిపించామని బాగానే చెప్పారు. కానీ కాంగ్రెస్ పాలనలో మూతబడ్డ 1913 స్కూళ్ల సంగతి ఎందుకు మాట్లాడరని అడుగుతున్నానని మంత్రి శ్రీధర్‌బాబును హరీశ్‌రావు ప్రశ్నించారు.

# హోంశాఖ నా ఫేవరేట్: కోమటిరెడ్డి

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్,మార్చి25(ప్రజా అక్షరం):**

మంత్రి పదవి వస్తదనే అనుకుంటున్నా... కెపాసిటీని బట్టి మంత్రులను ఎంపిక చేయాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. తాజాగా మీడియా చిట్‌చాట్‌లో ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. భువనగిరి ఎంపీ బాధ్యతలు ఇస్తే.. సమర్థవంతంగా నిర్వహించానని గుర్తు చేశారు. తనకు హోంమంత్రి పదవి అంటే ఇష్టమన్నారు. ఏ పదవి వచ్చినా సమర్థవంతంగా నిర్వహిస్తాని తెలిపారు. ప్రజల పక్షాన నిలబడతానని స్పష్టం చేశారు.. నిన్న ఢిల్లీలో సీరియస్ గానే కేబినెట్ పై చర్చ జరిగినట్లు ఉందన్నారు. తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు ముహూర్తం దాదాపుగా ఖరారు అయింది. ఉగాది నాటికి విస్తరణ పూర్తి చేయాలని భావిస్తున్నట్లు- సమాచారం. గత ఏడాదిన్నరగా విస్తరణకు సంబంధించి అనేక ఊహగానాలు వినిపించినప్పటికీ తాజాగా అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేందుకు రంగం సిద్ధమైంది. క్యాబినెట్ విస్తరణతో పాటు ఇతర పదవులు... నామినేటెడ్ పోస్టుల నిర్ణయం తీసుకోనున్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీలో పార్టీ అగ్రనేతలతో భేటీ అయ్యారు. సీఎంతో పాటు- డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నారు. వీరంతా రాహుల్ గాంధీ, ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్ తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నాలుగు మంత్రి పదవులు ఎవరికి ఇవ్వలని నిర్ణయం తీసుకున్నారో తెలియాల్సి ఉంది.

# పోక్సో కేసులో నిందితునికి 25 సం.ల కఠిన కారాగార జైలు శిక్ష

## రూ. 60 వేల జరిమానా

## బాధితురాలికి రూ.05 లక్షల పరిహారం

## జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్



**నారాయణపేట, మార్చి 25 (ప్రజా అక్షరం ప్రతినిధి )**

ఫోక్సో కేసులో నిందితుడిగా ఉన్న వేముల అభిలాష్ అనే వ్యక్తిపై నేరము నిరూపనైనందున నారాయణపేట జిల్లా కోర్టులో మంగళవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ నిందితుడికి 25 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్షతోపాటు, రూ.60 వేల జరిమానా విధించడం జరిగింది. బాధితురాలికి రూ.05 లక్షల పరిహారం ఇవ్వాలని సూచించారు. కేసు వివరాలు.... నారాయణపేట మండలానికి చెందిన మైనర్ బాలికను వేముల అభిలాష్ తండ్రి వేముల కుమార్, వయస్సు 21 సంవత్సరాలు, బుద్వేల్, రాజేంద్రనగర్, హైదరాబాద్ కి చెందిన వ్యక్తి ఇంతకుముందు హైదరాబాద్ బుద్వేల్ లో పనిచేస్తున్న సమయంలో మా అమ్మాయిని ప్రేమిస్తున్నానని వెంటపడి వేధించిన వ్యక్తి 2024 మార్చి 01 నాడు మా అమ్మాయి కర్ణాటక, అన్పూర్ దగ్గర మా బంధువుల పెళ్ళికి వెళ్లి సాయంత్రం ఐదు గంటల సమయంలో నారాయణపేట కొత్త బస్టాండ్ లో ఉండగా అభిలాష్ అనే వ్యక్తి మా కూతురికి మాయ మాటలు చెప్పి కిడ్నాప్ చేసి బుద్వేల్ లో ఒక ఇంట్లో ఉంచి మైనర్ బాలికపై పలు మార్లు అత్యాచారం చేయడం జరిగిందని తండ్రి ఫిర్యాదు మేరకు 2024 మార్చి 02 నాడు నారాయణపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా ఎస్ఐ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేయగా, సిఐ శివ శంకర్ కేసు ఇన్వెస్టిగేషన్ చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయడం జరిగింది. డిఎస్పీ నల్లపు లింగయ్య సూచన మేరకు ఏఎస్ఐ కోర్టు లైజనింగ్ ఆఫీసర్ బి. కృష్ణయ్య గౌడ్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ జె. విజయ్ కుమార్, హెచ్ జి మీర్జా బేగ్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప కోర్టులో వాదనలు వినిపించగా నేరస్తునిపై నేరము నిరూపన అయినందున తేది 2025 మార్చి 25 నాడు నిందితునికి 25 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష తో పాటు రూ.60 వేల జరిమానా విధించడం జరిగింది. బాధితురాలికి రూ. 05 లక్షల పరిహారం ఇవ్వాలని తీర్పు వెలువరించడం జరిగింది అని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు డ్యూటీ అధికారులను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా పరిధిలో ఎవరైనా మహిళలను, అమ్మాయిలను వేధించిన హింసించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.

# అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి:

**చిట్యాల , మార్చి 25 (ప్రజా అక్షరం ప్రతినిధి):**

అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ ఇళ్లను, ఇంటి స్థలాలను వెంటనే పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చిట్యాల మండలానికి సాగునీటి వనరులైన పిలాయపల్లి, ధర్మారెడ్డి పల్లి, ఉదయ సముద్రం, ఎస్ఎల్బిసి ప్రాజెక్టులను త్వరగా పూర్తిచేసి కరువు తీవ్రతను నివారించాలన్నారు. పంట పొలాలు ఎండిపోయిన రైతులకు ఎకరానికి 30 వేల రూపాయలు నష్టపరిహారం ఇచ్చి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్ కృష్ణ నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, మండల నాయకులు అరూరి శ్రీను, అచ్చాలు, బొబ్బలి సుధాకర్ రెడ్డి, కల్లూరి కుమారస్వామి, నకరగంటి రాములు, గుడిసె లక్ష్మీనారాయణ, లడే రాములు, వెంకన్న, నెలకంటి నరసింహ, ఐతరాజు యాదయ్య, కోనేటి రాములు, ఉయ్యాల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు..



# మండలంలో అభివృద్ధి కామడ దూరంలో ఉన్న తుర్కపల్లి సూరారం బాచుపల్లి గ్రామాల సమస్యలు పరిష్కరించాలి





## రోజుకు చేరుకున్న సిపిఎం పాదయాత్ర


## గ్రామాల్లో పలు సమస్యలపై అధ్యయనం

**రామన్నపేట మార్చి 25(నోముల శంకర్) ప్రజా అక్షరం ప్రతినిధి**

మండలంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న తుర్కపల్లి,సూరారం, బాచుప్పల గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జిల్లాల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల సమగ్రాభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్ర మూడో రోజుకు చేరుతుంది. తుర్కపల్లి సూరారం బాచుప్పల పల్లివాడ మునిపంపుల గ్రామాల్లో యాత్ర బృందం పర్యటించి ప్రజల్ని సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాదయాత్ర బృందం సారధి జల్లెల పెంటయ్య మాట్లాడుతూ మండల కేంద్రానికి దూరంగా ఉండబడిన గ్రామాలైన తుర్కపల్లి సూరారం బాచుప్పల గ్రామాల్లో సమస్యలు తీవ్రంగా వేధిస్తున్నాయని. పాఠశాలల్లో టీచర్లు ఇతర ప్రభుత్వ సిబ్బంది రవాణా సౌకర్యం లేక రావడానికి ఇబ్బంది పడుతున్నారు. అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు గుంతలమయంగా మారడంతో ప్రయాణాలు నరక కోపంగా మారుతున్నాయి. బస్సులు రాక విద్యార్థులు మండల కేంద్రానికి వచ్చి చదువుకోలేక విద్యను మధ్యలోనే మానేస్తున్నారు. తుర్కపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ దశలోనే ఆగిపోయింది. సూరారం గ్రామంలో పశువుల దావకాన నిర్మించి సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ పూర్తి కావడం లేదు. మూసి కాల్వ ఇండ్ల సమీపంలో ఉండడంతో అధిక వర్షాలు వచ్చినప్పుడు నీరు ఇండ్లలోకి రావడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అమ్మనబోలు నుండి సూరారం రహదారిలో కల్వర్టు లేక అధిక వర్షాలు వచ్చినప్పుడు రోడ్డు దాటలేకపోతున్నారు. ఉప్పు చెరువు దగ్గర రోడ్డుకు ఉన్న భద్రత కూడా కూలి ప్రమాదంగా తలపిస్తున్నది. గ్రామాల ప్రత్యేక అధికారులు కనీసం గ్రామ వైపు చూసే పరిస్థితి లేదు సమస్యలపై కేంద్రీకరించేవారు లేరు. ఉపాధి కూలీకి పోతే ?100 కూడా పడడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర బృందం సభ్యులు, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, బోయిని ఆనంద్, కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు, గన్నెబోయిన విజయభాస్కర్,వేముల సైదులు,బోడిగే రజిత, గొరిగే సోములు, మేడి గణేష్,కొమ్ము అంజమ్మ, శానగొండ రాము,పాదయాత్ర సమన్వయకర్తలు వనం ఉపేందర్,బల్గురి అంజయ్య, కల్లూరి నగేష్,తొలుపునూరి శ్రీనివాస్, అవగంటి రవీందర్ ,మెట్టు శ్రవణ్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివకుమార్ ఈర్లపల్లి ముత్యాలు,గాదె నరేందర్, మునికుంట్ల లెనిన్, పుట్టల ఉదయ్ కుమార్, ఇతరులు పాల్గొన్నారు.

# జిల్లా దేవాలయాల త్రిసభ్య కమిటీ సభ్యుడుగా నాగరాజు స్వామి నియామకం..

**దేవరకద్ర, మార్చి 25 (ప్రజా అక్షరం న్యూస్)**



పాలమూరు జిల్లా ధూప దీప నైవేద్య పథకం దేవాలయాల త్రి సభ్య కమిటీ సభ్యుడుగా దేవరకద్ర కు చెందిన నాగరాజు స్వామి నియమింపబడ్డారు. గత కొన్నేళ్లుగా నాగరాజు స్వామి దేవరకద్రలోని శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానం అర్చకుడిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా దేవాలయాలకు దూపదీప నైవేద్యం పథకం త్రి సభ్య కమిటీ సభ్యుడుగా నియామక పత్రాన్ని కూడా అందుకున్నట్లు నాగరాజు స్వామి తెలిపారు.

# దేవాలయానికి విరాళాలు అందజేసిన భక్తులు..

**దేవరకద్ర, మార్చి 25 (ప్రజా అక్షరం న్యూస్)**

దేవరకద్రలోని శ్రీ సద్గురు ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవాలయానికి సోమవారం భక్తులు విరాళాలు అందజేశారు. శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థా నం నందు శివాలయం మరియు వీరప్పయ్య స్వామి గర్భగుడి శిఖరముల.. పునర్నిర్మాణం కోసం వీరు ఈ విరాళాలను పూజారి నాగరాజు స్వామికి అందజేశారు. స్థానికులైన కుమ్మరి బుచ్చన్న, కుమ్మరి శివమ్మ కుమారులు కుమ్మరి ఆంజనేయులు, నరసింహులు, రాము కుటుంబ సభ్యులు దేవాలయానికి రూ. 13,500 విరాళాన్ని అందజేశారు. అలాగే స్థానిక కీర్తిశేషులు నట్టలి గౌని వెంకన్న, కీర్తిశేషులు నట్టలి హనుమమ్మ జ్ఞాపకార్థం తమవంతు విరాళంగా వారి కుమారులు నట్టలి నర్సింలు, నట్టలి హనుమంతు, నట్టలి పోలీస్ రాములు కుటుంబ సభ్యులు దేవాలయానికి రూ. 12,500 విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు వినూత్న ఆలోచనలతో వ్యాపార రంగంలో ముందుకు సాగాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయనపేట, మార్చి 25 ( ప్రజా అక్షరం ప్రతినిధి )**

వ్యాపార రంగంలో మహిళలు వినూత్న ఆలోచనలతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మంగళవారం నారాయణ పేట జిల్లా కేంద్రంలో జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించడం, దేశంలోనే మహిళా సమాఖ్య ద్వారా నడిపే పెట్రోల్ బంక్ ఇదే కావడంతో నారాయణ పేట జిల్లాకు ఎంతో పేరు, ప్రఖ్యాతలు వచ్చాయని, నిజంగా ఇది జిల్లా మహిళలు సాధించిన గొప్ప విజయమని కలెక్టర్ తెలిపారు. నారాయణ పేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో మంగళవారం జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జిల్లా మహిళా సమాఖ్య సభ్యులకు మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళలు వ్యాపార రంగ%శీ%లో రాణిస్తారని, పొదుపు అంటేనే మహిళలు.. మహిళలు అంటేనే పొదుపు అనే నానుడి ఉందన్నారు. అయితే మహిళలు వ్యాపార వేత్తలు గా ఎదగడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు. ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులు,రైస్ మిల్లులు, సోలార్ పవర్ ప్లాంట్స్ ఇస్తోందని తెలిపారు. మహిళలు ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నారు. మహిళా సమాఖ్య పెట్రోల్ బంక్ ఏర్పాటుతో నారాయణ పేట జిల్లాకు దేశ వ్యాప్తంగా మంచి గుర్తింపు వచ్చిందని, అదే విధంగా ఇంకా ఏదైనా వినూత్నంగా ఆలోచించి వ్యాపార పరంగా జిల్లా మహిళా సమాఖ్య మరో ముందడుగు వేయాలని ఆమె కోరారు. జిల్లా సమాఖ్య సభ్యులు అందరూ చర్చించి ఇంకా వేరే ఏదైనా వ్యాపారం చేయాలని అనుకుంటే డిఆర్ డీఏ కు తెలపాలన్నారు. మహిళా సమాఖ్యల సభ్యులకు తాము అండగా ఉంటామని, ప్రభుత్వ పరంగా అన్ని సహాయ సహకారాలు అందేలా చూస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ భరోసా ఇచ్చారు. మక్తల్ లోనూ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ను ఏర్పాటు చేయాలని ఉందని, మక్తల్ ఎంపీడీఓ కార్యాలయం పక్కన ప్రభుత్వ స్థలం ఉందని, ఆ స్థలం సమాఖ్య కు ఇప్పిస్తే అక్కడ తాము పెట్రోల్ బంక్ ను ఏర్పాటు చేసుకుంటామని మక్తల్ మండల మహిళా సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు కలెక్టర్ ను కోరారు. స్పందించిన కలెక్టర్ జిల్లాలో రెండో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తే మంచిదే అని, కానీ హైవే పక్కన స్థలంలో ఏర్పాటు చేస్తే బావుంటుందని చెప్పారు. మక్తల్ లో ఎంపీడీఓ కార్యాలయం పక్కన ఉన్న ప్రభుత్వ స్థలం విషయమై తాను మక్తల్ తహాసిల్దార్, ఎంపీడీఓ లతో మాట్లాడి వివరాలు తెప్పించు కుంటానని ఆమె తెలిపారు. మహిళలు సూపర్ మార్కెట్, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్, ప్రైవేట్ స్కూల్ ఏర్పాటు, మహిళలు తయారు చేసే ఉత్పత్తులను ఆన్ లైన్ మార్కెటింగ్ చేయడం లాంటి వ్యాపారాలను ఎంచుకోవాలని కలెక్టర్ సూచించారు. గతంలో జిల్లాకు చెందిన మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించేందుకు ఓ వెబ్ సైట్ ఉందని, ప్రస్తుతం ఆదే వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ విక్రయాలు చేయవచ్చని తెలిపారు. ఇప్పటికిప్పుడు ఏదో ఒకటి ఆలోచించ కుండా వారం రోజులు సమయం తీసుకుని ఏ వ్యాపరమైతే బావుంటుంది అని బాగా ఆలోచించిన తర్వాతే మరోసారి నిర్వహించే జిల్లా మహిళా సమాఖ్య సమావేశంలో అభిప్రాయం చెప్పాలని ఆమె సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ ను జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు చంద్ర కళ శాలువా, జ్ఞాపికతో సన్మానించారు. అలాగే జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులతో పాటు అన్ని మండలాల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులను జిల్లా కలెక్టర్ జ్ఞాపిక, శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మొగులప్ప, అడిషనల్ డి ఆర్ డి ఓ అంజయ్య, జిల్లా సమాఖ్య కార్యదర్శి, కోశాధికారి, అన్ని మండలాల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.



# మేడ్చల్ కోర్ట్ బార్ అసోసియేషన్ లో బార్ అసోసియేషన్ అధ్యక్ష మరియు ఉపాధ్యక్ష ఎన్నికలు 2025-26.

**మేడ్చల్ పట్టణం, మేడ్చల్ జిల్లా మార్చి 25 ( మన ప్రజా అక్షరం ప్రతినిధి)**

మేడ్చల్ పట్టణంలో గల మేడ్చల్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు 2025-2026 నామినేషన్ ప్రక్రియ.మేడ్చల్ బార్ అసోసియేషన్ ఉపాధక్ష్య పదవి పోటీకీ బొమ్మ వినోద్ కుమార్ గారు నామినేషన్ వేయడం జరిగింది,ఈ సందర్భంగా బొమ్మ వినోద్ కుమార్ గారు కోర్టు న్యాయవాదుల బృందంతో మేడ్చల్ కోర్టు ఆవరణలో గల మేడ్చల్ కోర్ట్ బార్ అసోసియేషన్ కార్యాలయంలో నామినేషన్ పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు టి. శివకుమార్, దీపక్,ఉపేందర్, టీ.సాయి కృష్ణ, జితేందర్, బాపు రెడ్డి, రాకేష్ గార్లు, మహిళ న్యాయ వాదులు సాయి ప్రసూనా, శారద రెడ్డి, హరిణి, భార్గవి,పూదరి స్వప్న, భాను, సంగీత రెడ్డి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.






# కొనసాగుతున్న కోయిల్ సాగర్ నీటి సరఫరా...

**దేవరకద్ర, మార్చి 25 (ప్రజా అక్షరం న్యూస్)**



మహబూబ్ నగర్ జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్ సాగర్ నుండి సోమవారం కూడా ఆయకట్టుకు నీటి సరఫరా కొనసాగింది. గత కొన్ని రోజులుగా ప్రాజెక్టు నుండి కుడి, ఎడమ కాలువల ద్వారా ఆయకట్టుకు సాగునీటిని సరఫరా చేస్తున్నారు. అందులో భాగంగానే ప్రాజెక్టు నుండి ఆయకట్టుకు ఈ నీటి సరఫరా కొనసాగుతుంది. దీంతో ప్రాజెక్టు ఆయకట్టు రైతులు వ్యవసాయ పనులను ముమ్మరంగా చేసుకుంటున్నారు.

# యువత ఆన్ లైన్ బెట్టింగ్ కు బానిస కావొద్దు

## తల్లిదండ్రులు పిల్లల కదలికలపై నిఘా పెట్టాలి

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి

**రామన్నపేట మార్చి 25**



మండల యువత,విద్యార్థులు ఆన్ లైన్ అక్రమ క్రికెట్ బెట్టింగ్ యాప్ లకు అలవాటు పడి అప్పుల పాలై జీవితాలు నాశనం చేసుకొని ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజి రెడ్డి అన్నారు.అక్రమ బెట్టింగ్ యాప్లలో బెట్టింగ్ కు పాల్పడి ఆన్లైన్ గేమ్స్ ఆడి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అన్న భ్రమలో యువత విద్యార్థులు బెట్టింగ్ యాప్స్ కి బానిసలుగా మారి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకొని విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై నిఘా పెట్టి తప్పుడు మార్గంలో పయనించకుండా జాగ్రత్త వహించాలని కోరారు.తల్లిదండ్రులు పిల్లలపై కోటి ఆశలతో రెక్కలు ముక్కలు చేసుకుని ఉన్నతమైన విద్యలు చదివించి ఉద్యోగాలలో స్థిరపడతారని ఆశతో ఉన్నారని అలాంటి గొప్ప తల్లిదండ్రుల ఆశలు నిరాశలు చేయవద్దని తెలిపారు.యువత పెడదారిని వదిలి సన్మార్గంలో నడిచి తల్లిదండ్రుల,పెద్దల గురువుల మాటలు విని ప్రయోజకులుగా ఎదగాలన్నారు. పిల్లలు ఉన్నత శిఖరాలలో కూర్చున్నప్పుడే తల్లిదండ్రులతో పాటు సమాజం కూడా మనల్ని గౌరవిస్తుందని తెలిపారు.

# గుర్తు తెలియని వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలి

## పోషబోయిన మల్లేశం తెలుగుదేశం పార్టీ నాయకులు

**రామన్నపేట మార్చి 25**



రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో సోమవారం రోజున మధ్యాహ్నం 3:30గం,ని సమయంలో గోల్నేపల్లి కి వెళ్లే కల్వర్ట్ దాటగానే దారిలో మేకలు, గొర్లు కాపలా కాస్తున్న వ్యక్తుల దగ్గరికి బైక్ పై ఇద్దరు వ్యక్తులు వచ్చి నాగారం ఎక్కడ రూట్ ఇదేనా అని అడిగనట్లు చేసి గొర్ల కాసేటువంటి మహిళ మేడలో నుండి బంగారం ఎత్తుకెళ్లే ప్రయత్నం చేసారు, ఆ మహిళా గట్టిగా అరవడం తో చైన్ దొంగతనం చేసిటువంటి వ్యక్తులు బయపడి పారిపోయారు. ఈ విషయం పై ప్రతి ఒక్కరు అప్రమతంగా ఉండాలని తీయజేస్తున్నాం.. కాబట్టి గొర్లు, మేకలు కాసే ఒంటరిగా ఉండే మహిళలు, అప్రమత్తంగా ఉండి వారికీ ఎలాంటి డౌట్ వచ్చిన వెంటనే దగ్గరలో ఉన్న వ్యక్తులకు గాని పోలీస్ లకు సమాచారం అందించాలి. నిరంతరం అప్రమత్తంగా ఉండాలని గ్రామ ప్రజలకు తెలియజేస్తున్నాం.

# పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ యువజన కాంగ్రెస్ నాయకులు

**చిట్యాల మార్చి 25 (ప్రజా అక్షరం ప్రతినిధి):**

కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ పోకడలకు నిరసనగా ఢిల్లీలో మంగళవారం నిర్వహించిన సంసాద్ ఘొరావ్ పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయభాను మరియు ఇన్చార్జి కృష్ణ అల్లావారు ఆదేశాల మేరకు మిట్టపల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ నాయకులు ఏనుగు రఘుమారెడ్డి , కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..



# తాడిచెట్టు పైనుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు

**రాజాపేట, మార్చి 25**

**(ప్రజా అక్షరం):-**



రాజపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన గీత కార్మికుడు ప్యాట కిష్టయ్య మంగళవారం సాయంత్రం తాటిచెట్టు పై నుండి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. ఎప్పటిలాగే కళ్ళు గీసేందుకు చెట్టు ఎక్కిన కిష్టయ్య ప్రమాదవశాత్తు జారిపడ్డాడు. చికిత్స కోసం రాజపేట ఆసుపత్రికి తరలించగా భువనగిరి ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు కుటుంబ సభ్యులు గ్రామస్తులు చెప్పారు. పేద కుటుంబానికి చెందిన గీత కార్మికుడు పేట కిష్టయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# ఆశాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరి నశించాలి

## ఫిక్స్డ్ వేతనం రూ.18 వేలు చెల్లించాలి

## సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సి ఆర్ గోవింద్ రాజ్

**నారాయణపేట, మార్చి 25**

**(ప్రజా అక్షరం ప్రతినిధి)**

రాష్ట్ర ప్రభుత్వం ఆశలకి ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఈనెల 24 కమిషనరేట్ ముందు ధర్నా కార్యక్రమానికి వెళ్లిన ఆశలపట్ల నిర్బంధాన్ని ప్రయోగించడం కాకుండా అనేకమంది గాయాల పాలయ్యారు. ఆశల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం మక్తల్ పట్టణంలో అంబేద్కర్ చౌక్ లో నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి సిఐటి జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరాజు కర్ని పి హెచ్ సి అధ్యక్షురాలు గోవిందమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశాలపట్ల నిర్లక్ష్య వైఖరిని విడనాడి వాళ్ల సమస్యల పరిష్కారం కొరకు ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఆశాలు కొత్తగా ఏమీ కోరడం లేదని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్ అయిదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆశాల సమస్యలకు ముందుకు రాకపోతే ఉద్యమం మరింత అద్భుతంగా మారే అవకాశం ఉందని అనంతర పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల నాయకురాలు యశోద, సుజాత, అమీనా బేగం, ఇందిరా, మాట్లాడుపోరాటాల్లో మేము భాగస్వామి



అవుతామని తెలియజేశారు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పరాదని వేతనాలు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో. వెంకటమ్మ, అనురాధ, అనిత, లక్ష్మి, పార్వతమ్మ, రక్షిత బేగం, సంతోష,రేణుక,పద్మ,, సావిత్రమ్మ , బాలమ్మ, పద్మ, అనురాధ,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆశ, గ్రామ దీపికల అక్రమ అరెస్టులు హేయమైన చర్య

## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నర్సారెడ్డి

**భద్రాద్రి కొత్తగూడెం**

**(ప్రజా అక్షరం) మార్చి 25:**

ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో ధర్నా చేస్తున్న ఆశ, గ్రామ దీపికలను అక్రమంగా అరెస్టు చేయటం అత్యంత హేయమైన చర్య అని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు ఎంపీ నర్సారెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ హైదరాబాదులో తమ న్యాయమైన కోర్కెల కోసం ఆశా కార్యకర్తలకు, వివోలకు కనీస వేతనం 18000 ఇవ్వాలని చలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొని సంబంధిత అధికారుల వద్ద తమ న్యాయమైన కోర్కెల కోసం ధర్నా చేస్తున్న ఆశ కార్యకర్తలను మరియు గ్రామ దీపికలను అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు 36 రోజులు సమ్మె చేసిన సందర్భంలో ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు దీక్షా శిబిరాల వద్దకు వచ్చి అనేక ఊకదంపుడు ఉపన్యాసాలు చెప్పి మేము అధికారంలోకి వస్తే ఆశా కార్యకర్తలకు, వివోలకు 18000 వేతనం ఇస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు కోసం ప్రశ్నిస్తే ఈ ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పూనుకుందని విమర్శించారు. రేవు దాటేదాక ఓడ మల్లన్న రేవు దాటిన తర్వాత బోడి మల్లన్న అన్న చందంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ఉన్నదని అన్నారు. ఈ ప్రభుత్వ విధానాన్ని సిఐటియు పట్టణ కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని స్పష్టం చేశారు. మహిళలని కూడా చూడకుండా ఎర్రటి ఎండలో వాళ్లు తమ న్యాయమైన కోరికల కోసం హైదరాబాదు వచ్చి నిరసన తెలియజేయడం కోసం కమిషనరేట్ దగ్గర ధర్నా చేస్తున్నటువంటి వారిని అక్రమంగా అరెస్టు చేయడం విచారకరమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పాత ప్రభుత్వ బాటలో నడిస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని హెచ్చరించారు. ఇప్పటికైనా వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని



నర్సారెడ్డి హెచ్చరించారు.

# గ్రామపంచాయతీ రికార్డులు స్వాధీనం చేసుకున్న డిపిఓ

## వారంలోగా కలెక్టర్ కు నివేదిక సమర్పిస్తానన్న సునంద

**రాజాపేట, మార్చి 25**

**(ప్రజా అక్షరం):-**

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామపంచాయతీ రికార్డులను డిపిఓ సునంద స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం రఘునాథపురం గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చిన డిపిఓ ఉపాధి హామీ పనులు, గ్రామపంచాయతీ పనుల పూర్తిస్థాయి పరిశీలన కోసం రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనుల కోసం, అభివృద్ధి పనులు చేపట్టగా సుమారు 10 లక్షల రూపాయల బిల్లులు బకాయి ఉన్నాయని, ఈనెల 13వ, తేదీన జిల్లా కలెక్టర్ కు తాజా మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ కుమార్ ఫిర్యాదు చేసి, విచారణ చేసి న్యాయం చేయాలని లిఖితపూర్వకంగా కోరగా, కలెక్టర్ ఆదేశాల మేరకు విచారించి ఎందుకు వచ్చినట్లు డిపిఓ చెప్పారు. బి. వి. పి., రైతు వేదిక వరకు రోడ్డు చదును చేసి మొరం పోసినట్లు, మొక్కల పెంపకం కోసం ట్యాంకర్ల ద్వారా




నీటిని అందించిన బిల్లు, ఇతర అభివృద్ధి పనుల డబ్బులు బకాయి ఉన్నట్లు ఫిర్యాదులో గాడిపల్లి శ్రవణ్ పేర్కొన్నట్లు డిపిఓ చెప్పారు. వారంలోగా పూర్తిస్థాయి నివేదికను కలెక్టర్ కు సమర్పించి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు ఉంటాయని సునంద తెలిపారు. ఈ విషయంపై తాజా మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ ఫోన్ ద్వారా విలేకరులతో మాట్లాడుతూ బుధవారం విచారణకు వస్తానని డిపిఓ తెలిపి మంగళవారం తాను అందుబాటులో లేని సమయంలో విచారణకు వచ్చినట్లు తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్న గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న చలివేంద్రాన్ని



డిపివో పరిశీలించి సంతృప్తి చెందారు. బాటసారిలకు, గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చే ప్రజలకు స్వచ్ఛమైన చల్లని నీటిని అందించడం అభినందనీయమని కితాబిచ్చారు. ఈ సందర్భంగా డిపిఓ సునంద మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇప్పటి వరకు పలు గ్రామాల్లో 15 రైతుల బోర్లను అద్దెకు తీసుకొని ప్రజలకు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మరికొన్ని గ్రామాల్లో కూడా అద్దె బోర్ల కోసం దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. రాజపేట మండలం పుట్టగూడెం గ్రామంలో రైతు బోరును అద్దెకు తీసుకున్నట్లు చెప్పారు. జిల్లాలో 30 గ్రామాలలో గ్రామపంచాయతీలలో సెక్రటరీల పోస్టులు ఖాళీ ఉన్నట్లు డిపిఓ సునంద తెలిపారు. గ్రామంలో ప్రజల గ్రామ సమస్యల పరిష్కారం కోసం సెక్రటరీలు సొంత డబ్బులు ఖర్చు చేస్తున్న విషయం నిజమేనని, ఇట్టి విషయం ప్రభుత్వ దృష్టికి కూడా వెళ్లినట్లు, త్వరలోనే సమస్య పరిష్కారం కానున్నట్లు తెలిపారు. డిపిఓ సునంద వెంట డి ఎల్ పి ఓ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీడీవో నాగవేణి, ఎంపీ ఓ ఆవుల కిషన్, రఘునాథపురం గ్రామపంచాయతీ కార్యదర్శి పవన్, కారోబార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో, కార్యదర్శి లు కుమ్మక్కై డబ్బులు డ్రా చేశారని ఆరోపణ

## డబ్బులు రికవరీ చేసి, చర్యలు తీసుకుని, తనకు ఇప్పించాలని కోరిన శ్రవణ్

**రాజాపేట, మార్చి 25**

**(ప్రజా అక్షరం):-**

ఎంపీడీవో నాగవేణి, గ్రామపంచాయతీ కార్యదర్శి పవన్ లు కుమ్మక్కై తనకు రావలసిన 10 లక్షల రూపాయల బకాయి డబ్బులను కాజేసారని రఘునాథపురం తాజా మాజీ సర్పంచి గాడి పల్లి శ్రవణ్ ఆరోపించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో బృహత్ పల్లె ప్రకృతి వనం ( ఉపాధి హామీ పథకం) లో ఏర్పాటు చేయుటకు ఖర్చుపెట్టిన డబ్బులు ఎంబిల రికార్డ్ ప్రకారం బ్యాంకులో జమ కాగా తనకి డబ్బులు ఇవ్వకుండా గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ అయిన ఎం. డి. ఓ. నాగవేణి గ్రామ పంచాయతీ కార్యదర్శి పవన్ వీరిద్దరూ కుమ్మక్కై బ్యాంకు నుండి సుమారు 10 లక్షల రూపాయలు డబ్బులు డ్రా చేసుకున్నారన్నారు. ఈ విషయంపై గ్రీవెన్స్ డే రోజు కలెక్టర్ కి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఈ విషయంపై కలెక్టర్ విచారణ అధికారిగా డిపిఓ నియమించగా విచారణ జరుపుటకు ఈనెల 26వ తేదీ బుధవారం రోజున రఘునాథపురం గ్రామపంచాయతీ వద్దకు వచ్చి విచారణ చేపడతానని చెప్పిన డిపివో ఎలాంటి సమాచారం తెలపకుండా ఒకరోజు ముందుగానే విచారణ అధికారి గ్రామపంచాయతీ వద్దకు వచ్చి తనకి ఎంపీ ఓ తో ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. అప్పటికే తాను ఆస్పత్రికి వెళ్లినందున విచారణకు హాజరు కాలేదని తెలియపరిచినట్లు, గ్రామపంచాయతీ కార్యాలయం ముందు అఖిలపక్ష నాయకులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు ఎంబి రికార్ల ప్రకారం తన కి రావాల్సిన డబ్బులను ఇవ్వాలని, లేని యెడల అఖిలపక్ష నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా ఆందోళన చేస్తానని హెచ్చరించారు. అవసరమైతే నిరాహార దీక్ష చేస్తామని తెలిపినారు, రావలసిన డబ్బులను రికవరీ చేసి ఇవ్వాల్సిందిగా, డబ్బులు డ్రా చేసిన ఇద్దరు అధికారులపై వెంటనే చర్య తీసుకోవాలని సస్పెండ్ చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నట్లు శ్రవణ్ చెప్పారు.

# ప్రభుత్వ స్థలాల్లో పేదలు నిర్మించుకున్న ఇండ్లకు ఇంటి పట్టాలు ఇవ్వాలి.





## :- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**గోదావరిఖని మార్చి 25**

**(ప్రజా అక్షరం ప్రతినిధి ):-**

సిపిఎం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికై మంగళవారం రామగుండం మున్సిపల్ కార్యాలయం వద్ద మహా ధర్నా కార్యక్రమం నిర్వచించడం జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ హాజరైనారు.మహా ధర్నా కార్యక్రమంకు ముందు ఎన్టిపిసి మేడిపెల్లి సెంటర్ వద్ద జాన్ వెస్లీ కి స్వాగతం పలికి అక్కడి నుండి మున్సిపల్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. బైక్ ర్యాలీలో బాగంగా ఎఫ్సిఐ క్రాస్ రోడ్,మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు మరియు రాజేష్ థియేటర్ వద్ద ఉన్న జ్యోతిబా పూలే విగ్రహానికి రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర సీనియర్ నాయకులు బొజ్జా బిక్షమయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ పూలమాలలు వేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద మహా ధర్నా ను ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని,అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు పథకం తప్ప ఇంకేవి అమలు చేయలేదని అన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో పెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో కూడా రైతాంగాన్ని, విద్యను,వైద్యాన్ని,కార్మిక రంగాన్ని విస్మరించిందని అన్నారు. కేంద్ర బడ్జెట్ లో కూడా పేదలకు ఒరిగింది ఏమీ లేదని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా సంపన్నుల కోసం పని చేస్తున్నాయని అన్నారు. అదేవిధంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సిపిఎం ఆధ్వర్యంలో 3 సంవత్సరాల క్రితం భూపోరాటం చేసి 4 కేంద్రాలు ఏర్పాటు చేసి సుమారు ఆరువందల మందికి ఇండ్ల స్థలాలు ఇప్పించడం జరిగిందని అన్నారు.వారు ఇండ్లు కట్టుకుని నివసిస్తున్నారని ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పట్టాలు,ఇంటి నెంబర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అప్పటి వరకు వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.అనేక డివిజన్లలో రోడ్లు, డ్రైనేజీ,మంచినీరు,పెన్షన్ల సమస్యలు ఉన్నాయని,వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.స్థానిక ప్రభుత్వ రంగ సంస్థల్లో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని,అదే విధంగా సింగరేణి,మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.దీంతోపాటు బిల్డింగ్, ట్రాన్స్ పోర్ట్, హమాలీ తదితర అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు,సౌకర్యాలు కల్పించాలని, సింగరేణి పర్మినెంట్ కార్మికులకు సొంతింటి కల నెరవేర్చాలని అన్నారు. ప్రజలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని వెంటనే పరిష్కరించకుంటే భవిష్యత్తులో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అనంతరం సింగరేణి పర్మినెంట్,కాంట్రాక్ట్, మున్సిపల్, భూ పోరాట కేంద్రాలను జాన్ వెస్లీ కి వినతి పత్రాలు అందించారు. మహాధర్నా అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ కి వినతి పత్రాన్ని అందివ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఎ.మహేశ్వరి వ్యవహరించగా రాష్ట్ర కమిటీ సభ్యులు బిక్షమయ్య,భూపాల్ స్థానిక సమస్యలపై,కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వై.యాకయ్య,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి, ఎ.ముత్యం రావు, ఎం.రామాచారి,జిల్లా కమిటీ సభ్యులుసారయ్య,శ్రీనివాస్,శంకర్,బిక్షపతి, శైలజ,గణేశ్,జ్యోతి, రవీందర్,అశోక్,నాయకులు నాగమణి,ఉపేందర్,సంజీవ్, లక్ష్మారెడ్డి,నాగలక్ష్మి,లతోపాటు సుమారు ఐదువందల మంది ప్రజలు పాల్గొన్నారు.

# అన్నం చెంచతో పేపర్లో ఫోటోల కొరకు దిగడం కాదు...

- విద్యార్థుల్లో భయం పోగొట్టేందుకే వారితో కలిసి భోజనం చేశాను
- 13 నెలల్లో విద్యార్థులతో 78 స్కూల్లో భోజనం చేశాను
- ఆరు గురుకుల పాఠశాలలో నిద్రించాను
- అసెంబ్లీ సాక్షిగా గళమెత్తిన మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



**నారాయణపేట, మార్చి 25**

**(ప్రజా అక్షరం ప్రతినిధి)**

మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో మధ్యాహ్న భోజన పథకంలో ఫుడ్ పాయిజన్ కావడంతోటి విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురి కావడం తోటి విషయాన్ని తెలుసుకున్న తాను హుటాహుటిన పాఠశాలకు వెళ్లి తన వాహనంలో విద్యార్థులను ఆసుపత్రులకు తరలించి వైద్య పరీక్షలు చేయించి వారి బాగోగులు అన్నియు నేను పరీక్షించి అందరూ క్షేమంగా ఉన్నారన్న సమాచారం అనంతరం ఆ రాత్రి అక్కడే మళ్ళీ విద్యార్థులతో కలిసి భోజనం చేసిన నాకు విద్యార్థుల పట్ల ఎంతటి ప్రేమ ఉందో అందరికీ అర్థమవుతుంది. కాగా అట్టి విషయాన్ని రాద్ధాంతం చేయాలన్న, రాజకీయం చేయాలన్న ఆలోచన విధానంతో మరుసటి రోజు అదే పాఠశాలకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాఠశాలలో విద్యార్థులకు అన్నము వండించి వాళ్లకు చెంచతో అన్నము వడ్డిస్తున్నట్టు పేపర్ల ఫోటో కొరకు ఫోటోలు దిగి అక్కడ విద్యార్థులతో భోజనం చేయకుండా వెళ్లిన వీర విద్యార్థుల పట్ల ఉన్నటువంటి అభిమానం చూపేది ఇదంతా రాజకీయము చేయడానికి పనికొస్తుంది తప్ప విద్యార్థుల భవిష్యత్తు విషయాలలో పనికిరాదంటూ మంగళవారం అసెంబ్లీ సాక్షిగా మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో భయం పోగొట్టే విధంగా ఎక్కడ కూడా ఇబ్బంది పడకుండా వారిలో ఆత్మవిశ్వాసం నింపేందుకై అక్కడే ఉంటూ వారి తోనే భోజనం చేసి వారిలో ధైర్యాన్ని పెంచిన తమ గురించి మాట్లాడడం అవివేకం అని అన్నారు. పిల్లల జీవితాలతో రాజకీయం వద్దు వారి భవిష్యత్తే ముఖ్యంగా వారి కొరకు మనము పరితపించవలసిన అవసరం ఉందన్నారు. చేతనైతే సేవ చేద్దాం కానీ చెడు చేయవద్దని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఈ సందర్భంగా తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.గడచిన 13 నెలల్లో నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని పాఠశాలలో గల విద్యార్థులతో కలిసి 78 సార్లు భోజనము చేసిన చరిత్ర తనకు ఉందని తాను ఎప్పుడూ ఫోటోలకు ఫోజులు ఇవ్వలేదని అన్నారు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి. అంతేకాదు లక్షల రూపాయలతో విద్యార్థులు చక్కటి విద్యను అభ్యసింప చేయాలన్న తలంపుతో టెన్త్ క్లాస్ విద్యార్థులకు చక్కటి మెటీరియల్ను అందిస్తూ వారు విద్యాపరంగా రాణించాలన్న ఆలోచన విధానంతో ముందుకెళుతున్నామని తెలియజేశారు. ఇది రాష్ట్ర చరిత్రలో ఉమ్మడి జిల్లాలోని తమ చేసినటువంటి విద్యాపరమైనటువంటి మార్పు అని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలియజేశారు. ఇలాంటి పనులు విద్యార్థులకు చేద్దాము కానీ రాజకీయం వద్దంటూ అసెంబ్లీ సాక్షిగా అన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్.

## - అందరి బాంధవుడు కెసిఆర్.

**సిద్ధిపేట జిల్లా బ్యూరో మార్చి 25(ప్రజా అక్షరం )**

ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సమరయస్యానికి ప్రతీక అని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకొని దుబ్బాకలోని రెడ్డి ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ హయాంలో సర్వ మతస్తులకు అండగా నిలిచారని, రంజాన్ పండుగను రాష్ట్ర పండుగ గా గుర్తించడం జరిగిందన్నారు.. ఏటా రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందును ఇవ్వడంతో పాటు తోఫా ఇవ్వడం జరిగిందన్నారు.. ఎన్నికల్లో బోలెడు మాయమాటలు చెప్పిన రేవంత్ రెడ్డి నేడు ముస్లిం సోదరులను పట్టించుకోవడం లేదన్నారు..పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని, అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని కోరారు. మత పెద్దలతో ప్రత్యేక ప్రార్థన నిర్వహించిన.. అనంతరం ముస్లిం సోదరులకు ఉపవాస విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయం అన్నారు. రంజాన్ మాసం మతసామారాస్యానికి ప్రతికగా నిలుస్తుందన్నారు. ఇఫ్తార్ విందులతో సోదర భావం పెంపొంది, ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు.



అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖశాంతులతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లీం పెద్దలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బి ఆర్ ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు..

# ఉద్యోగ, ఉపాధి కల్పనలో ప్రధానిగా మోదీ విఫలం.

**సిద్దిపేట జిల్లా బ్యూరో మార్చి 25(ప్రజా అక్షరం )**

దేశంలో నెలకొన్న నిరుద్యోగంపై, నియంతృత్వ ప్రభుత్వంపై నిరసిస్తూ జాతీయ యువజన కాంగ్రెస్ పిలుపు మేరకు దుబ్బాక నియోకవర్గం నుంచి యువజన కాంగ్రెస్ నాయకులు ఢిల్లీకి బయలుదేరి వెళ్లి "సంసద్ ఘోరావ్ పార్లమెంట్ ముట్టడి"కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సంధర్భంగా సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సిందం శశికాంత్ మాట్లాడుతూ నిరుద్యోగంపై, నియంతృత్వ ప్రభుత్వంపై వ్యతిరేకంగా యువజన కాంగ్రెస్ పక్షాన పోరాటం కొనసాగిస్తామన్నారు. ఉద్యోగ కల్పనలో భాజపా ప్రభుత్వం విఫలమైందని భవిష్యత్తులో నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తామన్నారు. మోదీ నియంతృత్వ ధోరణిని వీడి ఉద్యోగ కల్పన కోసం కృషి చేయాలన్నారు.ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రధాని మోదీ ప్రకటించింది డాంబికమేనని ఎద్దేవా చేశారు. విదేశీ పరిశ్రమలను రప్పించి యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించటంలో కేంద్రానికి విధానమే లేదన్నారు.మోదీ అసమర్థ నిర్ణయాలు, ఆర్థిక విధానాలతో కొత్త ఉద్యోగాలు రాలేదని, ఉన్న ఉపాధి అవకాశాలకూ ఆయన గండి కొట్టారని మండిపడ్డారు.ఒక వైపు ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకుండా,మరోవైపు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను అందినకాడికి అమ్ముతూ లక్షల ఉద్యోగాలను రద్దు చేస్తున్నారని విమర్శించారు.




# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ప్రత్యేక అధికారిని శాంతి నిర్మల

**రాజపేట,మార్చి 25 (ప్రజా అక్షరం):-**

రాజపేట మండలంలోని పైలట్ గ్రామమైన బూరుగుపల్లి లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను మంగళవారం రాజపేట మండల ప్రత్యేక అధికారిని శాంతినిర్మల పరిశీలించారు. లబ్ధిదారులతో, మేస్త్రీలతో మాట్లాడి పలు సూచనలు ఇచ్చారు. ఇంటి నిర్మాణం త్వరలోనే పూర్తి చేయాలని చెప్పారు. ప్రత్యేక అధికారిని వెంట ఎంపీడీవో కూతల నాగవేణి, ఎంపీ ఓ ఆవుల కిషన్,పంచాయతీ కార్యదర్శి జ్యోతి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు సుంకరి గోపాల్, ఇప్పల సరళ, గ్రామ పంచాయితీ సిబ్బంది చిట్యాల నర్సింలు, సుంకరి సత్తయ్య, ఉన్నారు.





# ఏకాదశి సందర్భంగా రాజపేటలో నగర సంకీర్తన

## మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో కార్యక్రమం

**రాజాపేట, మార్చి24 (ప్రజా అక్షరం):-**

రాజపేట మండల కేంద్రంలో మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో సోమవారం ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. మర్కుక్ శ్రీ భవానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రధాన వీధుల గుండా నగర సంకీర్తన జరిగింది. శివాలయము, భక్త మార్కండేయ స్వామి వారి ఆలయము, సంగమేశ్వరాలయము, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం, పుట్ట హనుమాన్, అభయాంజనేయ స్వామి వారి ఆలయం, శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయం లను దర్శించుకొని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ భక్తులకు గోత్రనామార్చనలు నిర్వహించారు. భావానందాష్టకాన్ని పఠించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు, పెద్ది సంతోష్ కుమార్, నాళ్ల శేఖర్, ఉప్పల రమేష్, కూనూరు బిక్షపతి తదితరులు ఉన్నారు.



# మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఏడుగురు స్పెషలిస్ట్ వైద్యుల నియామకం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (ప్రజా అక్షరం) మార్చి 25:**

మణుగూరు మండలంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి కొత్త శోభను తీసుకువచ్చే విధంగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చొరవతో 7 మంది నూతన స్పెషలిస్ట్ వైద్యులను ప్రభుత్వం నియమించడం జరిగింది. గతంలో ఉన్న 6 మంది వైద్యులతో పాటు ఇప్పుడు మొత్తం 13 మంది వైద్యులు ఏరియా ఆసుపత్రికి అందుబాటులో ఉండటంతో వైద్యసేవలు మరింత మెరుగుపడనున్నాయి. గతంలో 5 మంది ఎంబీబీఎస్ వైద్యులు ఒక డెంటల్ వైద్యుడు మణుగూరు ఏరియా ఆసుపత్రిలో సేవలందిస్తుండగా నూతనంగా గైనకాలజిస్ట్ 2, అనస్థీషియాలజిస్ట్ 2 , పిల్లల వైద్యుడు 1, జనరల్ ఫిజీషియన్ 1, స్కానింగ్ వైద్యుడు 1 నియామకంతో మొత్తం వైద్యుల సంఖ్య 13 మందికి చేరడం మణుగూరు ప్రాంత వాసులకు శుభ పరిణామం. మణుగూరు ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఆసుపత్రిని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయానికి స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మహిళలు, గర్భిణీ స్త్రీలు, పిల్లల కోసం ప్రత్యేక వైద్యుల నియామకం ఎంతో ప్రయోజనకరంగా మారనుంది. అత్యవసర వైద్య సేవలకు అవసరమైన అనస్థీషియాలజిస్ట్, జనరల్ ఫిజీషియన్, స్కానింగ్ వైద్యుల సేవలు అందుబాటులోకి రావడం ప్రజలకు మరింత మేలు చేయనుంది. ఈ సందర్భంగా మణుగూరు ప్రజలు స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకి కృతజ్ఞతలు తెలియజేసారు. ప్రభుత్వ ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేయాలని, వైద్యుల సంఖ్యను మరింత పెంచాలని, రాబోయే రోజుల్లో మణుగూరు ఏరియా ఆసుపత్రికి మరిన్ని మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరారు.




# కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందజేత

**:- ఆర్జి 1 ఏరియా జియం లలిత్ కుమార్**

**గోదావరిఖని మార్చి 25**

**(ప్రజా అక్షరం ప్రతినిధి):-**

మంగళవారం ఆర్జి 1 జియం కార్యలయంలో మెడికల్ ఇన్ వాలిడేషన్ మరియు చనిపోయిన ఎన్ సి డబ్ల్యూ ఎ ఉద్యోగుల డిపెండెంట్స్ 29 మందిలో 27 మంది పురుషులు, 2 ఇద్దరు మహిళలకు కారుణ్య నియామక ఉద్యోగ ఉత్తర్వులు ఆర్జి 1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ చేతుల మీదుగా అందించటం జరిగింది. ఈ సంధర్భాన్ని పురస్కరించుకొని ఆర్జి 1 జనరల్ మేనేజర్ జియం లలిత్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి సి అండ్ ఎండి ఎన్. బలరాం ఐ ఆర్ ఎస్ చొరవతో త్వరితగతిన కారుణ్య నియామక ఉత్తర్వులు అందించటం జరుగుతుందని అన్నారు. మెడికల్ బోర్డ్ కు దరఖాస్తు చేసున్న వారు వెంటనే అన్ ఫిట్ అవటం, ఆ వెంటనే వారి కుటుంబ సభ్యులలో డిపెండెంట్ కింద పోస్టింగ్ అందించటం త్వరితగతిన అవుతుందని అన్నారు. వీరికి ఆర్జి 1 ఏరియాలో పోస్టింగ్ ఇవ్వటం జరుగుతుందన్నారు. అతి తక్కువ సమయంలో వీరికి పోస్టింగ్ ఇవ్వటం జరిగిందని అన్నారు. జాయిన్ కాబోవు ఉద్యోగులు ఇప్పటి పరిస్థితులకు అనుకూలంగా పని నైపుణ్యాన్ని మెరుగుపరచుకొని కంపెనీ పురోభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. సింగరేణి భవిష్యత్ యువ ఉద్యోగుల చేతులలో ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా పనియే ప్రత్యేక్ష దైవంగా భావించి తమ



విధులకు హాజరు కావాలని, అదే విధంగా ఇట్టి ఉద్యోగ అవకాశం కల్పించిన తల్లి, తండ్రులను గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జియం గోపాల్ సింగ్, డిజియం పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, సిఎంఒఏఐ అధ్యక్షులు బి. మల్లేష్, ఏఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోశం, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పిఓ హనుమంతరావు, సీనియర్ పిఒలు శ్రావణ్ కుమార్, హనుమంతరావు, నాయకులు రంగు శ్రీను, సంతోష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు 11వ వేజ్ బోర్డు రివైజ్డ్ పెన్షన్, ఏరియర్స్ చెల్లింపుకు చర్యలు

**:- ఏఐటియుసి కృషి తో సిఎంపిఎఫ్ అధికారుల నిర్ణయం.**

**గోదావరిఖని మార్చి 25**

**(ప్రజా అక్షరం ప్రతినిధి):-**

సింగరేణి లో 11వ వేజ్ బోర్డు కాలపరిమితి లో పదవి విరమణ చేసిన ఉద్యోగులకు, కార్మికులకు సంబంధించిన సవరించిన పెన్షన్ ను మరియు ఏరియర్స్ చెల్లింపుకు ఏఐటియుసి కృషి తో సిఎంపిఎఫ్ అధికారులు చర్యలు తీసుకున్నారుని గుర్తింపు సంఘం ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఏఐటియుసి కృషి ఫలితంగా 11వ వేజ్ బోర్డులో పదవీ విరమణ పొందిన కార్మికులకు పెన్షన్ సవరణ, ఏరియర్స్ చెల్లింపులు చేయాలనే ఆలోచనతో పలు దఫాలుగా సింగరేణి యాజమాన్యం తో పాటు గోదావరిఖని సీఎంపిఎఫ్ కమిషనర్ మరియు ధన్బాద్ లో ఉన్న కమీషనర్ లతో కూడా రిప్రెజెంటేషన్ జరిపిన ఫలితంగా ఎట్టకేలకు ఫైల్ క్లియర్ అయిందని వారు తెలిపారు. పాత కొత్త పెన్షన్లకు సంబంధించిన వ్యత్యాసం ఏరియర్స్ కు సంబంధించి కూడా నిర్ణయం తీసుకుంటూ అమలు కై ఆదేశాలు జారీ చేయడం జరిగిందని వారు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా దాదాపు 3000 మందికి సంబంధించిన 11వ వేజ్ బోర్డు రిటైర్మెంట్ కార్మికుల రివైజ్డ్ పెన్షన్, ఏరియర్స్ సంబంధించి పెండింగ్ లో ఉన్నటువంటి విషయాన్ని అనేకసార్లు సంబంధిత అధికారులతో మాట్లాడి చర్చించి పరిష్కరించిన ఘనత ఏఐటీయూసి కే దక్కుతుందని వారన్నారు. సవరించిన పెన్షన్ ను ఎప్రిల్ నుంచి చెల్లించేందుకు సిఎంపిఎఫ్ అధికారులు చర్యలు చేపట్టారని, అదేవిధంగా సవరించిన పెన్షన్ ఏరియర్స్ కూడా చెల్లించాలని సిఎంపిఎఫ్ అధికారుల ను కోరడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఉద్యోగులైనా, పదవీవిరమణ పొందినా, ఎవరి కోసమైనా వారి సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి ఎల్లవేళలా పోరాడుతుందని వారు తెలిపారు.

# ఎమ్మెల్యే బీర్ల ఐలన్న గారి కృషితో అభివృద్ధి పధంలో ఆలేరు నియోజకవర్గం.......

**తుర్కపల్లి మార్చ్ 25 ప్రజా అక్షరం న్యూస్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలన్న గారి కృషితో ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ కొనియాడారు ఈసందర్భంగా మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న గారు ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు పరుగులు పెట్టి స్తున్నారని అదేవిధంగా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుని ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి గత 10 సంవత్సరాల కాలంలో కానీ పనులను సైతం 15 నెలల్లోనే 25 లక్షల రూపాయలను మంజూరు చేయించి గ్రామ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు ఇంకా మిగిలిపోయిన మిగతా పనులను రాబోయే 4 సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యే గారి సహకారంతో పూర్తి చేస్తామని చెప్పారు కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల మల్లేశం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, దేవరుప్పల బాలయ్య, ధ్యానబోయిన బొందయ్య, నాయకులు, ధ్యాన బోయిన మల్లేశం, ద్యానబోయిన కరుణాకర్, ధ్యానబోయిన పోచయ్య, జిట్ట కిషన్ యాదవ్, గొప్ప కొండల్ రెడ్డి, ధ్యానబోయిన ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

**వలిగొండ మార్చ్ 25 ప్రజా అక్షరం ప్రతినిధి**

మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాదా లావణ్య శంకర్ గౌడ్ అల్లుడు బొల్లెపల్లి వెంకటేష్ గౌడ్ నాగమణి కుమారుడు చత్రపతి శివాజీ గౌడ్ వివాహం రజని తో జరిగిన సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు మంగళవారం నూతన వధూవరులను కలిసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ డివిజన్ చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మోహన్ రాజ్ తుమట్ల వెంకటేష్ యాదవ్, ప్రవీణ్ రామ్ చందర్, నాగరాజ్, మణి దాస్, శంకర్, డి కె శ్రీనివాస్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి నియంత్రణ పై పటిష్టమైన నిఘా ఉంచాలి





**:- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**గోదావరిఖని మార్చి 25**

**(ప్రజా అక్షరం ప్రతినిధి):-**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, గోదావరిఖని, మంచిర్యాల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో నెలవారి సమీక్షాలో భాగంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడం జరిగింది. సిపి మాట్లాడుతూ ప్రతి ఒక్క పోలీస్ అధికారి చట్టబద్ధంగా పనిచేయాలని మంచిగా పని చేసినప్పుడు తప్పక గుర్తింపు వస్తుందన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే కార్యకలాపాలపై స్టేషన్ అధికారులకు ముందస్తు సమాచారం వుండాలని, ప్రతి కేసులో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి, ఎస్ సి, ఎస్ టి కేసులలో న్యాయపరంగా పారదర్శకంగా విచారణ జరపాలి. ప్రతి పోలీస్ స్టేషన్లో అధికారులకు సిబ్బందికి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని రకాల సమాచారం పై అవగాహనా ఉండాలి. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ వ్యవస్థ ను ఏర్పాటు చేసుకొని సమాచార వ్యవస్థ ను పటిష్టం చేయాలనీ, సిసి కెమెరాలు జరిగే విషయాలను గుర్తించడం జరుగుతుంది అని అదే ప్రజలతో మంచి సత్సంబంధాలను కొనసాగిస్తే బయట చర్చ జరిగే ప్రతి ముందస్తు సమాచారం తెలుస్తుంది అని అన్నారు. దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుంటూ, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని ప్రధాన చోరీలకు పాల్పడిన నేరస్థులను గుర్తించడంతో పాటు చోరీ సోత్తును స్వాధీనం చేసుకోవాలని సూచించారు. ప్రతి రోజు ఒక రెండు గంటల పాటు పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులకు, బాధితులకు కేటాయించాలి, రెండు గంటలు పెండింగ్ కేసులను సమీక్షా జరపాలని, ఏదైనా సంఘటన జరిగినప్పుడు, బాధితులు ఫిర్యాదు చేసినప్పుడు సంఘటన స్థలానికి తప్పనిసరిగా వెళ్ళాలి. అప్పుడు క్షేత్రస్థాయిలో సమాచారం లభిస్తుంది అన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలలో విలేజ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయాలి. కిందిస్థాయి సిబ్బందితో మర్యాదగా ఏలాంటి భేదాలు లేకుండా ప్రవర్తించాలి. పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించినట్లయితే శాఖ పరమైన చర్యలు తప్పవు అన్నారు. గంజాయి నియంత్రణకు పటిష్టమైన నిఘా వ్యవస్థతో పాటు రవాణా చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేసి, గంజాయి సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలనీ ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ సందర్భంగా గంజాయి స్వాధీనం కేసులలో ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బంది కి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా రివార్డులను అందజేశారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్, పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఏసిపి మల్లారెడ్డి, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

# పశు వైద్యశాల సందర్శన

**రామన్నపేట మార్చి 25 (నోముల శంకర్)**

రామన్నపేట మండలం వెల్లంకి గ్రామీణ పశు వైద్యశాలను తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది ఈ హాస్పిటల్ లో వసతులు ఏమాత్రం లేవు దీనికి మహిళా డాక్టరు బాధ్యతలు నిర్వహిస్తున్నారు ఈ పశు వైద్యశాలలో వాష్ రూమ్ లేక డాక్టర్ చాలా ఇబ్బంది పడుతున్నారూ అధికారులు స్పందించి రూమ్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుచున్నాము అదేవిధంగా హాస్పిటల్లో కరెంట్ సప్లై కూడా లేదు. గ్రామపంచాయతీ వారితో లైన్మెన్ తో మాట్లాడాగా కరెంట్ సప్లై గురించి వారు రేపటి లోపు కరెంట్ సప్లై ఇస్తామని చెప్పారు వారికి టిడిపి నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు... అధికారులు త్వరగా స్పందించి హాస్పిటల్ లో అన్ని వస్తువులు సమకూర్చే విధంగా చర్యలు తీసుకుంటారని మనవి చేసుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ విద్యార్థి విభాగం నాయకుడు మాజీ కార్యనిర్వహణ కార్యదర్శి నకిరేకంటి గణేష్(టీఎన్ఎస్ఎఫ్), మండల తెలుగు యువత నాయకులు పోచబోయిన మల్లేష్, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు కుర్మా మహేందర్ పాల్గొన్నారు.




# సబ్సిడీ యంత్రాల కోసం మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలి

**ఏజాజ్ అలీ ఖాన్ మండల వ్యవసాయ అధికారి రామన్నపేట**

**రామన్నపేట మార్చి 25**

రామన్నపేట మండల వ్యాప్తంగా ఉన్న మహిళా రైతులు 2024- 25 ఆర్థిక సంవత్సరం గాను 50 శాతం సబ్సిడీతో కలిగిన వ్యవసాయ అనుబంధానికి సంబంధించిన పరికరాల కోసం మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలని పత్రికా ప్రకటనలో తెలిపినారు మొత్తం 16 యూనిట్ల అందుబాటులో ఉన్నాయి జనరల్ 12 యూనిట్లు కాగా ఎస్సీ రెండు యూనిట్లు ఎస్టి రెండు యూనిట్లు మొత్తం నిధులు ఆరు లక్షల 87 వేల రూపాయలు బ్యాటరీలు 5 యూనిట్లు ఉండగా జనరల్ 3 ఎస్సీ 1 ఎస్టీ 1 పవర్ స్ప్రేలు ఐదు యూనిట్లు ఉండగా జనరల్ నాలుగు ఎస్సి 1 రోటవేటర్ ఒక యూనిట్ ఉండగా జనరల్ కు కేటాయించారు సీడ్ కం ఫర్టిలైజర్ ఒక యూనిట్ ఉండగా జనరల్ కు కేటాయించారు కల్టివేటర్ సంబంధించిన పరికరాలు మూడు యూనిట్లు ఉండగా జనరల్ రెండు యూనిట్లు ఎస్టి ఒక యూనిట్ గా ట్రాక్టర్ ఒక యూనిట్ ఉండగా జనరల్ కు కేటాయించారు మొత్తం 16 యూనిట్లు మొత్తం నిధులు ఆరు లక్షల 87 వేల రూపాయలు 50% సబ్సిడీతో కలిపి నిర్ణయించడం జరిగినది మహిళా రైతులు అప్లికేషన్ ఫారం తో పాటు ఆధార్ కార్డ్ పట్టా భూమి పాస్ పుస్తకం ఒక ఫోటో బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ సెట్ తో కలిపి అగ్రికల్చర్ ఆఫీసు నందు సంబంధిత ఏఈఓ లను సంప్రదించి అప్లికేషన్ చేసుకోగలరని తెలిపినారు



# రాజీవ్ యువ వికాసం పథకంలో రేషన్ కార్డ్ నిబంధనను తొలగించాలి

**నిరుద్యోగ యువకులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**

**ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్**

**మల్కాజిగిరి బీమార్చి 25**

**ప్రజా అక్షరం న్యూస్**

రాష్ట్రంలోని ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం పేరుతో నిరుద్యోగ యువకులను దగా చేస్తుందని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర విమర్శించారు. హిమాయత్ నగర్ సత్యనారాయణ రెడ్డి భవన్ లో జరిగిన సమావేశంలో వారు ప్రభుత్వ తీరును ఖండించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకంకు దరఖాస్తు చేసుకోవాలి అంటే రేషన్ కార్డు తప్పనిసరి అని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. కానీ ప్రభుత్వం ఏర్పడి నేటి వరకు రేషన్ కార్డులు జారీ చేయలేదని ఆరోపించారు. గత 11 సంవత్సరాలగా యువకులకు రేషన్ కార్డులో పేరు కూడా లేదని, ఇలాంటి తరుణంలో యువత ఎలా దరఖాస్తులు చేసుకుంటారని వారు ప్రశ్నించారు. ఇప్పుడు దరఖాస్తు చేసుకుంటే చాలా తక్కువ మందికి దరఖాస్తు చేసుకునే అర్హత ఉంటుందని తెలిపారు. రేషన్ కార్డు లేని నిరుద్యోగ యువకుల గురించి ప్రభుత్వం స్పష్టం వైఖరి కనబర్చాలన్నారు. రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తులు రేషన్ కార్డులు లేని వారు కూడా దరఖాస్తు చేసుకునేలా ప్రభుత్వం పునరాలోచన చేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వివిధ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధి దారులు, రాజీవ్ యువ వికాస పథకంకు దరఖాస్తు చేసుకోవడానికి మీ సేవ కేంద్రాలకు వెళ్తే,ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియలో గత ప్రభుత్వం లో దరఖాస్తు మూలంగా రిజెక్ట్ అవుతున్నాయన్నారు. వాస్తవానికి గత ప్రభుత్వం లో సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారికి నేటికీ ఎటువంటి పథకం ద్వారా లబ్ధి చేకూరలేదని వారు అన్నారు. కేవలం పాలకులు మాటల గారడీతో కాలయాపన చేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తున్నారన్నారు. కేటాయింపులు వేరు... నిధుల మంజూరు వేరు అనేలా వ్యవహరించిన పాలకుల తీరు సిగ్గు చేటు అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో మన యువత పాత్ర, త్యాగాలు మరువలేనివని, తెలంగాణ సాధించుకున్న తరువాత వారి పట్ల గత ప్రభుత్వం "నది దాటే వరకు ఓడ మల్లయ్య, దాటిన తర్వాత బోడ మల్లయ్య" అనే విధంగా ప్రవర్తించిందని ఇటీవల బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారని, మరి గత ప్రభుత్వంలా యువతను మోసం చేస్తే కాంగ్రెస్ కు అదే పరిస్థితి వస్తుందని వారు హెచ్చరించారు. కాబట్టి ఇప్పటికైనా రేషన్ కార్డు లేకున్నా రాజీవ్ యువ వికాస్ పథక దరఖాస్తుకు అనుమతించాలని వారు డిమాండ్ చేశారు.
ఈ ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీమాన్, రాష్ట్ర సమితి సభ్యులు మాజీద్ అలీ ఖాన్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు..




# నిజామాబాద్ లో ఘనంగా కోటి తలంబ్రాల దీక్ష

**100మంది భక్తులు, 4 భజన మండలీలు పాల్గొన్నారు.**

**రామకోటి రామరాజు కృషికి సన్మానించిన భక్త బృదాలు**

**భద్రాచల రామయ్యకు భక్తితో గోటి తలంబ్రాలు అందజేశారు**

**ఎన్ని జన్మల పుణ్యమో అని ఆనందాన్ని వ్యక్తం చేసిన భక్తులు**

శ్రీరామనవమి నాడు కన్నుల పండుగగా జరిగే భద్రాచల రామయ్య కల్యాణానికి తెలంగాణ రాష్ట్రం నుండి 250కిలోల గోటి తలంబ్రాలు అందించాలనే సంకల్ప దీక్షతో గ్రామ, గ్రామాన శ్రీకారం చుట్టింది గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ. అందులో భాగంగా మంగళవారం నాడు నిజామాబాద్ లోని కొటగల్లిలో గల జైర్ కోట్ హనుమాన్ మందిరంలో వందకు పైగా భక్తులు పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఓలిచి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు అందజేశారు. వారిచే రామనామ స్మరణ చేయించి రామనామం గురించి, భద్రాచల గోటి తలంబ్రాల యొక్క పవిత్రత గురించి అందరికీ జెలియజేశారు. మైసమ్మ భజన మండలి, జైర్ కోట్ భజన మండలి, మల్లికార్జున భజన మండలి, విజయగణపతి భజన మండలి పాల్గొని 4గంటల పాటు భజనను ఆలపించారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక సేవకు భక్తులు ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులుమాట్లాడుతూ మేము భద్రాచలం వెళ్లలేక పోయిన కూడా మేము చేతులతో ఓలిచిన ఈ గోటి తలంబ్రాలు వెళ్లడం ఆనందంగా ఉందని భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.



# గ్రామ గ్రామాన లింక్ రోడ్లు మంజూరు చేయాలి

**అసెంబ్లీలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

**ఆలేరు మార్చి 25**

**(ప్రజా అక్షరం డెస్క్ న్యూస్):-**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి మంత్రి రేవంత్ రెడ్డి,రోడ్లు భవనాల శాఖ మంత్రి నేతృత్వంలో 5907కోట్లు ఈ బడ్జెట్ లో కేటాయిచడం గొప్ప విషయమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మంగళవారం రోజు అసెంబ్లీ లో మాట్లాడారు. గత ప్రభుత్వం లో నామమాత్రంగా రోడ్లు వేశారు. ఈ వర్షాలకు రోడ్లు పూర్తి గుంతలు మయంగా మారాయన్నారు. ఆలేరు నియోజకవర్గంలో గ్రామ గ్రామానికి లింకు రోడ్లు లేవన్నారు. గతంలో ఎంపీగా ఉన్నపుడు ఇప్పటి మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి బిటి రోడ్ల తో పాటు వంగపల్లి, జిడికల్ అండర్ పాస్ బ్రిడ్జిలను నిర్మాణం చేయించారన్నారు. ఈ ప్రభుత్వం లో మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి సహకారం తో వడపర్తి నుండి చీకటి మామిడి వరకు బీటీ డబుల్ రోడ్డు. అలాగే యావపూర్ నుండి జలాల పూర్ వరకు బిటి రోడ్డు నిర్మాణం చేస్తున్నందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. రాజపేట మండలం లో కాల్వలకు బ్రిడ్జి సరిగ్గా లేకపోవడం తో వర్ష బావ సమయంలో వరద వల్ల ఇద్దరు యువతులు కొట్టుకపోయి మరనించారని. అలాంటి కాల్వ బ్రిడ్జిల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించిన ఘనత ఈ ప్రజా పాలన ప్రభుత్వంది అన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం కొలనుపాక సోమేశ్వర ఆలయం ఎంతో మంది భక్తులు వస్తున్నారని. కొలనుపాక బ్రిడ్జి నాలుగు లైన్ల రోడ్డుకోసం నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేశారన్నారు. గతంలో కేసీఆర్ ఫామ్ హౌస్ నుండి యాదగిరిగుట్టకు నాలుగు లైన్ల రోడ్డు వేశారు కానీ అది ఆ సంపూర్తిగానే నిర్మాణం లో ఉందన్నారు. దీంతో చాలా మంది రోడ్డు ప్రమాదం లో గాయపడి మరణించారు కావున మంత్రి కోమటిరెడ్డి సంబంధిత గుత్తేదారుతో మాట్లాడి ఈ రోడ్డును పూర్తి చేయలని కోరారు. రాయగిరి నుండి తుర్కపల్లి వరకు పలు గ్రామాల ప్రజలకు సరైన నష్టపరిహారమందలేదని,రాయగిరి ప్రజలు ఏప్పుడు రోడ్డు వేసిన నష్టపోతున్నారని. అవునా వారి న్యాయం చేయాలని కోరారు. కొత్తగా ఏర్పడిన పలు మండలాలకు ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణం చేయాలని కోరారు. అదేవిధంగా రీజినల్ రింగ్ రోడ్లో బాధితులకు న్యాయమైన నష్టపరిహారం అందించి వారిని ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా ఆలేరు నియోజకవర్గం లో రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి సహకారంతో పల్లె పల్లెల బీటీ రోడ్లు వేసి అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటామన్నారు..



# మహిళల మౌంటెన్ సైక్లింగ్ పోటీలలో...రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన అనుష

**అభినందిస్తూ అనూషను ఘనంగా సన్మానించిన**

**కళాశాల ప్రిన్సిపల్ జయప్రద, ఉపాధ్యాయులు**

**నారాయణపేట, మార్చి 25**

**(ప్రజా అక్షరం ప్రతినిధి)**

ఈ నెల 7 నుండి 9 వరకు రంగారెడ్డి జిల్లా కోయిడ గ్రామ అడవుల్లో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్స్ 10 కిలో మీటర్ల మహిళల మౌంటెన్ సైక్లింగ్ పోటీలలో నర్వ మండలం, రాయికోడు గ్రామ మహిళ అనుష నారాయణపేట జిల్లా తరపున పాల్గొని ,అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి, జాతీయస్థాయి మౌంటెన్ సైక్లింగ్ పోటీలకు ఎంపికైనది. అనూష ప్రస్తుతము మహబూబ్నగర్ పిల్లలమర్రి సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో బీకాం సెకండ్ ఇయర్ చదువుచున్నది . ఈ సందర్భంగా సోమవారం డిగ్రీ కళాశాలలో నారాయణపేట జిల్లా సైక్లింగ్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పి ఈ టి , బి.గోపాలమును కళాశాల ప్రిన్సిపల్ జయప్రద, ఫిజికల్ డైరెక్టర్ రజిని, క్లాస్ టీచర్ స్వప్న ఘనంగా స్వాగతం పలికి పూల బొకే అందించి, కార్యదర్శి గోపాలమును ఘనంగా సన్మానించి అభినందించారు. అలాగే రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన అనూషను ప్రిన్సిపల్ జయప్రద, బి.గోపాలం శాలువా ,మెడల్ మెమొంటో, ప్రశంసా పత్రం అందజేసి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జయప్రద మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో రానిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు లభిస్తాయని, పై చదువుల కొరకు సర్టిఫికెట్స్ ఉపయోగపడతాయని తెలియజేస్తూ, మా కళాశాల అనూష రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడలు సాధించినందుకు మా కళాశాల కీర్తి ప్రతిష్టలను పెంచిందని అనూషకు అభినందిస్తూ కిటారంగానికి పూర్తి సహకారం అందిస్తానని ఆమె తెలిపారు. నారాయణపేట జిల్లా సైకిలింగ్ కార్యదర్శి బిగోపాలం మాట్లాడుతూ ఈ కళాశాల విద్యార్థులందరూ చాలా పేద వాళ్ళని ఇష్టపడి కష్టపడి చదివి క్రీడారంగంలో రాణించి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని క్రీడాకారిణులకు పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలియజేశి, కళాశాల ప్రిన్సిపల్ జయప్రదను ,ఫిజికల్ డైరెక్టర్ రజిని బి.గోపాలం ఘనంగా సన్మానించారు. ఫిజికల్ డైరెక్టర్ రజిని మాట్లాడుతూ మా కళాశాల విద్యార్థిని అనూష సైకలింగ్లో బంగారు పథకం సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని,మా విద్యార్థినులను క్రీడారంగం వైపు మళ్ళించి ,క్రీడలలో మంచి పెరుగైన శిక్షణ ఇచ్చి, రాష్ట్ర జాతీయస్థాయి క్రీడలకు పంపుతానని తెలియజేస్తూ, విశ్రాంత పిఈటి బి.గోపాలం ఉద్యోగ విరమణ తర్వాత కూడా క్రీడలకు సేవలు అందించడం చాలా సంతోషమని ,ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జయప్రద, ఫిజికల్ డైరెక్టర్ రజిని, క్లాస్ టీచర్ స్వప్న ,అధ్యాపక బృందం, 200 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.




# డాక్టర్ అశోక్ కి జన్మదిన శుభాకాంక్షలు

**రామన్నపేట మార్చి 25 నోముల శంకర్**

తెలంగాణ ఉద్యమకారుడు మన ప్రజా అక్షరం ఆర్టికల్ రచయిత వికలాంగుల హక్కుల కోసం రాజకీయాల్లో వారి వాటా కోసం ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా పొంది గ్రామీణ వాసులు కూడా ఉన్నత చదువులు చదవాలని యువతను ప్రోత్సహిస్తున్న డాక్టర్ నకిరేకంటి అశోక్ కి ప్రజా అక్షరం దినపత్రిక తరపున చీఫ్ ఎడిటర్ భూపతి శ్రీనివాస్ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు



# నేడు సాంబశివుని 14వ వర్ధంతి

**వలిగొండ మార్చ్ 25**

**ప్రజాఅక్షరం ప్రతినిధి**

మండల పరిధిలోని దాసిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన మాజీ టిఆర్ఎస్ పోలిట్ బ్యూరో సభ్యులు కునపురి ఐలయ్య ఆలియాస్ సాంబశివుని 14 వ వర్ధంతి వేడుకలను ఈరోజు తన స్వగ్రామమైన దాసిరెడ్డిగూడెంలో నిర్వహించనున్నట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా, మండల,నాయకులు మరియు సాంబశివుని అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా వారు కోరారు.



# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులు..

**దేవరకద్ర,మార్చి 25**

**(ప్రజా అక్షరం న్యూస్)**

దేవరకద్ర మండలంలో సోమవారం సాయంత్రం ఉపవాస దీక్షలు ఉన్న ముస్లిం సోదరులకు ఆయా గ్రామాలలో ఇఫ్తార్ విందులు ఇచ్చారు. దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ లో ఉపవాస దీక్షలున్న ముస్లిం సోదరులకు చాంద్ పాష ఇఫ్తార్ విందు ఇచ్చారు. దేవరకద్ర మండలం చౌదర్ పల్లిలో ఉపవాస దీక్షలు ఉన్న ముస్లిం సోదరులకు ఖాజా, మెహబూబ్ సోదరులు ఇఫ్తార్ విందు ఇచ్చారు. అలాగే వెంకంపల్లిలో ముస్లిం సోదరులకు బాబు మియా ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఆయా గ్రామాలలో జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమాలలో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఫీల్డ్ అసిస్టెంట్లు ఖాళీగా ఉన్నచోట వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలి

**ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలి సిర్పంగి స్వామి**

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి**

**వలిగొండ మార్చ్ 25 ప్రజాఅక్షరం ప్రతినిధి**

ఉమ్మడి గ్రామాలు ఉండి నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీల్లో వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలని ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. మంగళవారం రోజున మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో ఉపాధి హామీ పనుల వద్ద కూలీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి గ్రామపంచాయతీలు గతంలో ఉన్న గ్రామాలు నూతనంగా గ్రామ పంచాయతీలుగా ఏర్పడినప్పటికీ ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించడం లేదని వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలని ఉపాధి హామీ పనులను వేగవంతం చేసి కూలీలందరికీ పనులు కల్పించాలని డిమాండ్ చేసారు పని ప్రదేశంలో నీడకు టెంట్,మరియు మంచినీటిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి కొమ్ము స్వామి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బొడిగె యాదయ్య, కూలీలు రాపోలు సునీత గోద నాగమణి శ్యామల సాలమ్మ దాసరి చంద్రకళ కోనపురి కలమ్మ రాపోలు పోశయ్య సప్పిడి నాగమ్మ నారి పద్మ రాపోలు మల్లయ్య రాపోలు శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.



# గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే పాఠశాలలో సమస్యలు..

**-అసెంబ్లీలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి..**

**దేవరకద్ర, మార్చి 25 (ప్రజా అక్షరం న్యూస్)**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే నేడు పాఠశాలలో సమస్యలు తిష్ట వేశాయని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో సోమవారం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడారు. గత బీఆర్ఎస్ హయాంలో పాఠశాలల్లో కనీసం టాయిలెట్స్ కూడా కట్టకుండా నిర్లక్ష్యం చేశారని ఎమ్మెల్యే ఆరోపించారు. అందుకోసమే ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలన్న ఉద్దేశంతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసి 6750 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయుల నియామకాలు కూడా 58 రోజుల్లో 6750 మంది ఉపాధ్యాయులను రిక్రూట్మెంట్ చేసి పాఠశాలలో ఉపాధ్యాయులు లేని కొరతను కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చిదిన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయ బదిలీలను కూడా ఇలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా సజావుగా చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో మరిన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసి మంచి విద్యను అందించే ప్రయత్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నారని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అసెంబ్లీలో తెలిపారు.

